God is constantly with us and ready to take us up at the slightest sign on our part of accepting Him.

'భగవంతుడు ఎల్లవేళలా మనతోనే ఉన్నాడు మరియు ఆయనను మనం ఒప్పుకున్నామనే చిరుసంజ్ఞ చూడగానే ఆస్థితికి( దైవ స్థితికి) తీసుకొని వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాడు.'

శ్రీమతి ఎ. .యస్.సీతాలక్ష్మి

ప్రియమైన, పూజ్యులైన నా సోదరులు శ్రీ కె.సి.నారాయణ గారికి, ప్రియమైన సోదరీ సోదరులకు నా హృదయపూర్వక వందనములు.

పై వాక్యాలు పూజ్య డాక్టరు కె.సి.వరదాచారి గారు సత్యపథమార్గము పై యిచ్చిన ఉపన్యాసములలో ఒకటైన 12వ ఉపన్యాసము నుండి తీసుకొనబడిన . పై వాక్యముల యొక్క నా అవగాహనను ి ముందుంచే ఈ సదవకాశం నాకు యిచ్చిన IMPERIENCE వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

పై వాక్యములను చది నపుడు మూడు ముఖ్యాంశాలు నాకు గోచరించాయి. మొదటిది- భగవంతుడు ఎల్లవేళలా మనతోనే ఉన్నాడనే సత్యము-ఆఎరుక కలిగి ఉండడం.

రెండవది- మనం ఆయనను ఒప్పు కోవడం (మన చిరుసంజ్ఞ). మూడవది-ఆయన మనల్ని ఆ స్థితికి తీసుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉండడం.

ఈ వాక్యాలలోని రెండవ అంశాన్ని చూస్తే 'ఆయనను మనం ఒప్పుకోవడం' - భగవంతుడిని మనం ఒప్పుకోవడం ఏ ంటనే ఆశ్చర్యం కలగొచ్చు. కాని ఇది సాధనలో మనం పోషించవలసిన పాత్రలో అత్యంత ముఖ్యమైన మెట్టు. ఇది మనం ఎక్కితేనే తదుపరి ప్రయాణం మొదలవుతుంది. అందుకే గురువర్యులు పూజ్య శ్రీరామచంద్రజీ ఈ సాధన చేయడానికి రెండు అంశాలు అత్యంత ఆవశ్యకమన్నారు. మొదటిది అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయికి పరిణతి చెందడానికి సమ్మతి. రెండవది సంపూర్ణ సహకారం. ఈ షయం పై పూజ్య కె.సి. . గారు మాట్లాడుతూ భగవత్ సాక్షాత్కారం కావాలనుకున్నవారు ఆ షయమై కేవలం ఆసక్తి కలిగి ఉండటం కాదు, సంకల్పం కలిగి ఉండాలి అని అంటారు.ఇది అత్యంత ముఖ్యమైనదని కూడా చెప్తారు.

లక్ష్య నిర్ణయం జరిగాక, పొందాలని సంకల్పించుకున్న తరువాత ఆలోచించవలసినది అనుసరించవలసిన పద్ధతి గురించి. ఇక్కడ శ్రీ కె.సి. . గారు గురువర్యుల శరణుకోరడం ప్రధానమయినదని అంటారు. తదుపరి 'శరణత్వం గురించి

అందరూ చాలా ఎక్కువ మాట్లాడతారు. కాని కేవలం శారీరకంగా సాష్టాంగ ప్రణామం ఆచరించినంత మాత్రాన అది శరణు కాజాలదు. అన్ని ధాల సంపూర్ణంగా గురువర్యులకు లోబడినప్పుడే అది శరణత్వమౌతుంది. ఇది అంత సులభంకాదు. మనం మొదలు పెడతాము కాని గురువర్యులు పూర్తి చేస్తారు' అని ప్రోత్సహించి, ధైర్య ఎస్తారు.

పూజ్య గురువర్యులు శ్రీ రామచంద్రజీ మహరాజ్ (షాజహాను పూర్, ఉత్తర ప్రదేశ్) గారు మనిషి నైజాన్ని, మనస్తత్వాన్ని, మనిషి మనసుపై ప్రస్తుత కాలవైపరీత్య ప్రభావాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేసి,మానవ చైతన్యాన్ని దివ్య చైతన్యంగా మలిచే కార్యార్థియై భు లో జనించిన మహోన్నత గురువర్యులు. ఆది గురువులైన సమర్థ గురువర్యులు శ్రీ రామ చంద్రజీ ( ఫతేఘఢ్, ఉత్తర ప్రదేశ్) గారి ఆధ్యాత్మిక వారసులుగా నేటి ఆధునిక మానవునికి సరిపోయే ధంగా రాజయోగ పద్ధతిని తగుమార్పులు చేసి మానవాళికి ప్రసాదించారు.

ఈ ఆదిగురువు ప్రసాదించిన ప్రాణాహుతి సహిత యోగ పద్ధతి గురించి యోచించినపుడు మొదట మనం ప్రార్థన గురించి చెప్పు కోవాలి. పూజ్య గురువర్యులు శ్రీ

రామచంద్రజీ మహరాజ్ గారికి ఈ ప్రార్థన అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిలో ప్రకటితమయింది. అది ఆంగ్లభాషలో యివ్వబడింది. ఈ ప్రార్థనను నిశితంగా పరిశీలించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినపుడు, మనం చేయవలసిన సాధన యొక్క సారాంశము ఇందులో యి ఎడిఉందని అనిపిస్తుంది.

### ప్రార్థన

ఓ ప్రభూ! మానవ జీవనమునకు నీవే యధార్థ లక్ష్యము
మా ఆత్మోన్నతికి ప్రతి బంధకములయిన
కోరికలకు మేము బానిసలము
ఆ స్థితికి మమ్ముగొని పోవుటకు నీవే ఏకైక దైవము, శక్తి .

ఈ ప్రార్థనలో మన లక్ష్యము, మన అవరోధాలు (ప్రస్తుత పరిస్థితి), మన నిస్సహాయ స్థితి, ఆయన కృపకు లోబడడం, ఆయనను శరణు కోరడం అనే అంశాలు యి ఎడి ఉన్నాయి. ఈ మొట్టమొదటి చర్యలోనే సాధకుడు పూజ్య కె.సి. .గారు చెప్పినట్లు భగవంతుడిని (Master -God Himself) శరణు కోరే ధంగా శ్రీ రామచంద్రజీ మనకు ప్రార్థన నొసంగారు.

ప్రార్థన గురించి ఆలోచించినపుడు ఇది పూజ్య గురువర్యులు మన కందించిన

‘దివ్యౌషధం’ అని

అన్పించింది. ఔషధం అంటే మనం తీసుకోవలసినది. మొదట్లో (సృష్టి ఆరంభంలో) అందరూ భగవత్ సన్నిధానంలో స్వస్థత తోనే ఉన్నారు. ధి వైపరీత్యం వలన భగవత్ స్వరూపములయిన అందరూ స్వయం కృతం ద్వారా అనేక రూపాలను, ఆకారాలను సంతరించుకొని అస్వస్థులయినాము. ఈ మానసిక అస్వస్థత నుంచి, స్వస్థత చేకూరడానికి ‘దివ్యౌషధం’ మాత్రమే పని చేయగలదు. మనం సహకరిస్తే తిరిగి మనను యథార్థ స్థితికి తీసుకు రాగల శక్తి ఈ ఔషధానికి ఉంది.

పూజ్య గురువర్యులు శ్రీ రామచంద్రజీ ప్రార్థన యొక్క శిష్టతను, ఆవశ్యకతను, అర్పించు ధానాన్ని, తద్వారా మనము పొందే అత్యున్నత స్థితుల గురించి దశాదేశాలలోని 2వ మరియు10వ ఆదేశాలలో స్పష్టంగా పులీకరించారు. ప్రతి సాధకుడు తమ సాధనానుభవంతో దశాదేశాల వ్యాఖ్యానాన్ని శ్రద్ధగా చది నప్పుడు తమ తమ స్థాయికి తగినట్లుగా అవగాహన కలుగుతుందనేది సాధకులందరి స్వీయానుభవం.

పూజ్య గురువర్యులు ప్రార్థన భక్తికి చిహ్నం అన్నారు. ప్రార్థనని టెలీగ్రఫీ (తంతి) తో పోల్చారు. సంకేతం ఒకవైపు

నుండి పంపితే మరోవైపు అందుతుంది. సంకేతం హృదయం నుండి భావ రూపంలో వెలువడినప్పుడు అది ఆయనను చేరుతుంది. పూజ్య సోదరులు శ్రీకె.సి.నారాయణ గారు రాత్రి పరుండబోవుముందు అర్పించేదే నిజమైన ప్రార్థన అని అంటారు. ఇక్కడ మనం దశవ ఆదేశం గుర్తు చేసుకుంటే మన వేడికోలు వలన, మన తప్పిదాలు ఒప్పుకోలు వలన, మరల చేయనని సంకల్పించు కోవడం వలన క్షమా స్వరూపుడయిన ఆ భగవంతుడు తిరిగి పలుకుతాడు. ఊరట నిస్తాడు. ఇది కూడ అందరి అనుభవం. హృదయంలో ఎంతశూన్యం ఏర్పడుతుందో ఆయన తన ప్రేమతో హృదయాన్ని అంతగా నింపుతాడు. భగవంతుడు ఎల్లవేళలా మనతోనే ఉన్నాడు. మనం ఒప్పుకుంటే చాలు ఆయన పలుకుతాడు (భావరూపంలో) అనేది మన అందరి అనుభవం.

పూజ్య గురువర్యులు తమసందేశంలో సాధకుడు గురువర్యులకు శరణు జొచ్చడం చాలా ముఖ్యమైనది అని అంటారు. కాని శరణాగతికి మూలం భక్తి అని అంటారు. భక్తి అంటే కేవలం మాటలతో చెప్పేది కాదు. అది నిరంతరం సతతస్మరణతో కూడుకున్నదిగా ఉండాలి అంటూ, నిజమైన భక్తి కలిగిన వాడు తాను ఏ ం ప్రే ంస్తున్నాడు, ఎందుకు ప్రే ంస్తున్నాడో కూడా తెలియని స్థితిలో ఉంటాడు అని

అంటారు.

పూజ్య కె.సి. .గారు తమ ఉపన్యాసంలో భక్తి గురించి మాట్లాడుతూ 'భక్తి ఒక తీవ్ర ఆకాంక్ష. భక్తి అనగా భగవంతుని వైపు అ ఛ్ఛిన్నంగా ప్రవహించే తైలధార వంటిదని మన పూర్వీకుల అభిప్రాయము. భక్తి యదార్థంగా అగ్ని అని చెప్పవచ్చును. అది ఉన్నత దిశగా సాగుతూ, స్తరించుతూ, తన స్పర్శకు లోనైన ప్రతి దానిని భస్మం చేస్తుంది. ఇది మన పూర్వ సంస్కారములను భస్మం చేయడం చాలా ముఖ్యమైన షయం' అని అంటారు.

ఒక ధంగా చెప్పాలంటే పూర్వ సంస్కారాల ఫలితమే ఈ జీ తం. అ ధ రూపాలలో మన జీ తం లో వాటి ప్రభావం చూపించినపుడు వాటిని ఆమోదిస్తూ స్వీకరించే స్థైర్యం మనకు ఈ సాధనా పద్ధతుల ద్వారా, గురువర్యులు ప్రసాదించే ప్రాణాహుతి ద్వారా కలుగుతుంది.

పూజ్య కె.సి.నారాయణ గారు భక్తి గురించి వరిస్తూ 'భక్తి అలవడాలంటే కొంత తల యొగ్గాలి. శ్రద్ధ యలవడాలంటే అహం నశించాలి. అభిమానం చావాలి. ఇ లేనిదే శరణత్వం గాలి మాటలూ, నీటి మూటలూను. భౌతిక శరీరం నుంచి, భావ శరీరం ద్వారా, భూత శరీరం దాటి మానసిక శరీరంలో ఉంటూ కూడా క్రింది శరీరాలకు లోబడి పోవడం సాధకుల

స్వానుభవం. అందుకే ॑టి ప్రాభల్యాల్ని వేదాంతులు చర్చించరు. చేతకాక. తోటి సాధకులు సానుభూతితో సలహాలివ్వగలరు.' అని అంటారు. (శ్రీ రామచంద్ర రాజయోగము - ఒక పరిచయము, పేజి. 67)

ఇక్కడే మనకు ప్రాణాహుతి రూపంలో గురువర్యుల సహాయం, వారికి మన సహకారం అత్యంత ఆవశ్యకం. పూజ్య కె.సి. .గారు తమ ఉపన్యాసంలో 'మనం మనస్ఫూ ర్తిగా, ఏ ధమైన అహంకార పూరితమైన అసమ్మతి, అడ్డంకులు లేకుండా ఆయనను ఆశ్రయించి శరణుజొచ్చితే ఆ శరణాగత వత్సలుడు మనను ఆదరిస్తాడు' అని అంటారు. భౌతిక, ప్రాణ, మానసిక, జ్ఞాన మరియు ఆనందమయ కోశాలు లేక శరీరాలు గురించి పూజ్య కె.సి.నారాయణ గారు తమ అమూల్యమైన సాధనానుభవం ఆధారంగా ఎంతో పులంగా శదీకరించారు. ఈ శరీరాల పట్టు మన మనస్సుపై సడలాలి. రోజు రోజుకీ మనకు ముక్తి కలగాలి. స్వేచ్ఛ రావాలి. దీనికి మన సహకారం కావాలి (సాధన రూపంలో).

నిరంతరం పరమ భక్తితో ఉంటూ జీ తం భగవత్ కైంకర్యం కావాలని తపన ఉన్నా, పూర్వ సంస్కారాల ప్రభావం సాధనకు అడ్డు పడుతూ నిమ్నగతి వైపు పోవు

భావాల వలన నిరుత్సాహం చెంది నిరాశా, నిస్పృహలు చోటు చేసుకున్నప్పుడు,

నీకు నేనున్నా, నేనున్నా నంటూ తన ప్రాణాహుతి ద్వారా దివ్యసుధా ధారలను కురిపిస్తూ అధోముఖ భావాలను ఊర్ధ్వ ముఖంవైపు మళ్ళించడమేకాక, భావ సరళిని ఆత్మ వైపు పయనింప చేయడం ద్వారా మన గురువర్యులు పూజ్య శ్రీరామచంద్రజీ సాధకులందరికీ క్రొత్త ఊపిరిని అందిస్తున్నారు. ప్రాణాహుతి గురువర్యుల అపార కృప.అమృత వర్షిణి. అదే ఆ ప్రేమ దీప్తి యొక్క చేయూత. అన్నీ నీవేనని అర్పించుకున్నప్పుడే ఆయనకు మనను ఆధ్యాత్మిక పథంలో నడిపించడం సులువు. సాధ్యము.

ఇక్కడ మరో  షయం ఏ ంటంటే గురుదేవులే అన్నీ చేస్తారు అంటే అది సరికాదు. ఆయన ఆధారం. ఆయన మూలం. మన నిమ్న స్థాయి నుండి మనం బయట పడే ప్రయత్నం చేయాలి. మన వంతు పాత్ర మనం నిర్వహించాలి. సాగర మధనం జరగాలి. అమృతం వస్తుంది. హాలాహలం వస్తుంది. రెంటినీ స్వీకరించగలగాలి. కాని ఆయన మనతోనే ఉన్నారు. ఆధారమై నడిపిస్తున్నారు అనేది సాధకుల అనుభవం. అందుకే గురుదేవులు అపార కృపతో యిచ్చిన సాధనా పద్ధతులను శ్రద్ధగా ఆచరించాలి. అనుసరించాలి. ఈ పద్ధతులలోని అన్ని అంగాలు ఒకదానితో ఒకటి

అనుసంధానమై ఉన్నాయి. ఆధారపడి ఉన్నాయి. ధ్యానము, క్షాళన, A మరియు B బిందువులపై ధ్యానము, 9గం॥ల ప్రార్థన, రాత్రి ప్రార్థనలను నిజమైన ఆసక్తితో, శ్రద్ధతో పాటిస్తూ, ప్రాణాహుతి సహాయం ద్వారా మున్ముందుకు సాగగలరు. ఇ అన్నీ నిరంతర స్మరణకు దోహదం చేస్తాయి. నిరంతర స్మరణ అలవడినప్పుడు సంస్కారాల ప్రభావం బాధించదు. అనుభవం ఏదైనా ధ్యాస ఆయన పైనే. గురువర్యులతో సహకరిస్తూనే ఉండాలి. ఆయనతో సాగిపోతూనే ఉండాలి. ఈ పయనంలో దశాదేశాలు జీవన శైలిగా మారతాయి. ఇతరులలో ప్రేమ, ప త్ర భావనలు మొలకెత్తే ధంగా జీ తం మలచుకోమన్న గురువర్యుల 9వ ఆదేశం సాకారమవుతుంది.

పూజ్య గురువర్యులు శరణాగతి గురించి తమ సందేశం(శిక్షణా పద్ధతి)లో చెప్తూ 'శరణత్వం ఎప్పుడు పూర్తయిందని తెలుస్తుందంటే, ఎప్పుడయితే అభ్యాసీ (సాధకుడు) సమస్త మానవాళికి సహజంగా శరణవుతాడో అప్పుడు' అని అంటారు.

అంతే కాక శరణయ్యాను అనే భావనే లేనప్పుడు మాత్రమే సాధకుడు సహజంగా శరణ్యుడయినట్లు అని అంటూ అది సాధకుడు చేయవలసిన పని అంటారు. అంతే కాక శరణత్వము, సహకారము కవల పిల్లలు అని అంటారు.

శరణత్వం పొందిన మనసు ఎల్లవేళలా భగవత్ కైంకర్యమై ఆయన సేవలో నిమగ్నమయి ఉంటుంది. అట్టి మనసుకు శ్రీ రామచంద్ర చైతన్యం ఊపిరవుతుంది. జీ తం సార్థకమవుతుంది. ఫలవంతము, అర్థవంతము అవుతుంది. ఈ స్థితిలో ఉన్నమనసు

చిరుసంజ్ఞ చూడగానే ఆయన ఆస్థితికి తీసుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉంటారు. పూజ్య కె.సి. . గారు చెప్పినట్లు శరణత్వాన్ని గురువర్యులు పూర్తి చేసి మనకు శ్రీరామచంద్ర చరణదాసులుగా ఉండే భాగ్యం ప్రసాదిస్తారు.

అందరికీ మనస్ఫూర్తిగా ప్రణామములు ఆచరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.